క్లుప్తంగా

రావణేశ్వర వాహనంపై కరకంఠేశ్వరుడు



రావణేశ్వర వాహనంపై కటాక్షిస్తున్న కామాక్షి, కరకంఠేశ్వరులు

నగరి : పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కామాక్షి సమేత కరకంఠేశ్వర స్వామిని రావణేశ్వర వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సేవలకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించగా బ్రహ్మోత్సవాలు ముగింపునకు చేరుకున్నాయి.

అరుణగిరిపై అభిషేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

వెదురుకుప్పం: డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఇందులో భాగంగా ఆలయం ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

అనారోగ్యంతో సర్పంచ్ మృతి



జయలక్ష్మి (ఫైల్)

పాలసముద్రం: అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తొట్టికండ్రిగ సర్పంచ్ కొండూరు జయలక్ష్మి(73) సోమవారం మృతి చెందారు. ఆమె సర్పంచ్‌గా ఉన్నప్పుడు పంచాయతీ అభివృద్ధి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అనేక సేవలు అందించారు. ఆమె మృతితో పంచాయతీ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



ప్రకృతి వ్యవసాయంపై మాట్లాడుతున్న ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ పుష్ప

పాలసముద్రం: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించి నగరి డివిజన్ ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ పుష్ప తెలిపారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం ఫరీదు మస్తాన్ సమక్షంలో క్రిష్ణరాజమ్మపురం యూనిట్‌లోని గ్రామ సంఘ అధ్యక్షులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పుష్ప మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో చెరకు సాగు చేసి అందులో వస్తున్న బెల్లం తీసుకోవడానికి టీటీడీ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతి ప్రకారం విత్తనం నుంచి విత్తడం వరకు ద్రవ, ఘన జీవామృతం, కషాయాలతో పండించే విధానాలపై అవగాహన కల్పించారు. సంఘ సభ్యులు కిచెన్ గార్డెన్‌పై వివరించారు. వరి పంటను ఆశించే చిన్నచిన్న తెగుళ్ల నివారణకు పేడ, ఇంగువతో చేసిన ద్రావణం వినియోగించాలని, దానిని ఏ విధంగా తయారు చేయాలో తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి

- మేలు చేశాం... ఆదరించండి
- అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



గజమాలతో డెప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి స్వాగతం పలుకుతున్న నాయకులు

గంగాధరనెల్లూరు: రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, పేదలకు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకొనడానికి పెత్తందారులంతా ఒక్కటై కుట్రలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గంగాధరనెల్లూరు మండలంలోని వింజం పంచాయతీ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వింజం, బాల గంగానపల్లి పంచాయతీల్లోని గ్రామాల ప్రజలు అడుగడుగునా హారతి పళ్లాలు గజమాలతో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి ఘనంగా స్వాగతం పలికారు.

రాబందులంతా ఒక్కటయ్యాయి

వింజం, బాలగంగానపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్ఎస్ కొండ, వింజం లక్ష్మిరెడ్డిపల్లి, వేట్కూరుపల్లి, చింతారెడ్డిపల్లి, గడ్డంపల్లి, బాలగంగానపల్లి, మేనాటంపల్లి గ్రామాలలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, మండల ఎంపీపీ అనిత, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి ప్రియ, మండల నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యమని, అనుక్షణం పేదల కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి ఆయనేనని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పేద ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు ఇంటి ముంగిటకే వస్తున్నాయన్నారు. వీటన్నిటిని అడ్డుకొనడానికి రాష్ట్రంలో పెత్తందారులు, కుట్రదారులు రాబందుల్లా ఒక్కటయ్యారని ధ్వజమెత్తారు. ఎవరెన్ని చేసినా కపట నాటకాలు ఆడినా ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగిద్దాం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కావాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని తెలిపారు. పేద ప్రజల ప్రగతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, మునిరాజారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, కోదండన్, బలరాం బాబు రెడ్డి, ఏకాంబరం, రామక్క గోవిందన్, హనీఫ్ బాషా, నాగూరు వెంకటేష్ రెడ్డి, శేఖర్, వేలు, గోవింద రెడ్డి, ఐలు రెడ్డి, దేవా, భానుచంద్రారెడ్డి, ఆలీషేర్ ఖాన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి ఆప్యాయంగా ముద్దు పెడుతున్న వృద్ధురాలు



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న డెప్యూటీ సీఎం నారాయణ స్వామి

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: సార్వత్రిక ఎన్నికల్లో పర్యాటక శాఖ మంత్రి రోజమ్మ గెలుపు నల్లేరుపై నడకే అని, అత్యధిక మెజారిటీయే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల ని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వడమాలపేట మండలం వెంకటరెడ్డి కండ్రిగ గ్రామంలో మేము సిద్ధం! మా బూత్ సిద్ధం! కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి బూత్‌లో మెజారిటీ వచ్చే లా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పనిచేయా లని కోరారు. ప్రతి గడప వద్దకు వెళ్లి జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని తెలియజేసి, ఓట్లను అభ్యర్థించాలని కోరారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును విని యోగించుకునేలా, వారిని బూత్ వద్దకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో లోకేష్, వెంకటరెడ్డి, పరంధామరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, హేమాద్రి, రంగనాథం, యాదవేంద్రరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, నందయ్య, చంద్రారెడ్డి, సురేష్‌రాజు, ఉమాపతి, లోకేష్, సుధీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికే పట్టం కడదాం



పెనుమూరులో ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): సంక్షేమ సారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని మళ్లీ సీఎం చేద్దామని వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ సీపీ ప్రచారాన్ని ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్ వన్స్‌మోర్ అనే నినాదంతో కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు దూసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు చేసిన అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. త్వరలో పెనుమూరు మండలంలో జరిగే ఎన్నికల ప్రచారంలో అంతరూ పాల్గొని, తెలుగు దేశం నాయకుల గుండెల్లో భయం పుట్టేలా ప్రచార చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, కృష్ణారెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, లక్ష్మీపతి, ఉమాపతి, దాము, నరసింహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫ్లాగ్‌మార్చ్



ఎస్ఎస్‌బీ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సీఐ, ఎస్ఐ

నగరి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బందోబస్తుకు విచ్చేసిన పోలీసు బలగాలను ప్రజలకు చూపుతూ భద్రతపై చేపట్టిన గట్టి నిఘాను వివరించే ప్రయత్నంలో భాగంగా సీఐ సురేష్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సోమవారం మండలంలోని మాంగాడు, మాంగాడు దళితవాడ, కాకవేడు, కాకవేడు దళితవాడ, చింతలపట్టెడ గ్రామాల్లో ఎన్నికల విధులకు విచ్చేసిన తన సహస్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)701 సీకాయ్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకూడదని ప్రశాంత ఎన్నికలకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

వలంటీర్లు ప్రజా సేవకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

శ్రీరంగరాజపురం: ప్రజలకు నిత్యం సంక్షేమ పథకాలను అందిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న వలంటీర్లు ప్రజాసేవకులని గంగాధరనెల్లూరు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. ఆమె సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతాశయంతో ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ జన సంక్షేమం కోసమేనన్నారు. వలంటీర్ వ్యవస్థ గురించి తప్పుగా మాట్లాడే వారంతా కరోనా సమయంలో ఏమయ్యారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వమే వలంటీర్ల వ్యవస్థను గుర్తించి ప్రశంసించిందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో వలంటీర్లది కీలక పాత్ర అన్నారు. జన్మభూమి కమిటీలు అవినీతిని ప్రోత్సహిస్తే, వలంటీర్లు అవినీతిని అంతం చేస్తున్నారన్నారు. వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గ్రామగ్రామాన భారీ మెజారిటీ సాధించాలి



పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు

పాలసముద్రం: మండల పరిధిలోని ప్రతి గ్రామంలో భారీ మెజారిటీ వచ్చేలా వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సమష్టి కృషి చేయాలని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ తెలిపారు. సోమవారం పాలసముద్రంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లో మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు, నాయకులు పక్కా ప్రణాళికతో పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంట్లో వివరించి ఓటర్లతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అందుకే ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్ సీపీని ఆదరించాలని అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా చైర్మన్ పోలయ్య, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ గోవిందరాజ్, నాయకులు చంద్రశేఖర్‌రాజు, సుమన్, సుబ్రమణ్యరెడ్డి, ధనుంజయులు, వేణు, నరసింహన్, లోకిదాస్, రవిరెడ్డి, చిన్నపయ్యన్, సుందరాజు, కుట్టి, గోపాల్, భాస్కర్, నరసింహనాయుడు, బాబు, ప్రకాష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ.. రంగేలి



హోలీ జరుపుకుంటున్న చిన్నారులు

పాలసముద్రం: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కోలాహలంగా సోమవారం హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ పరస్పరం రంగులు చల్లుకున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి పోగు చేసి కుడకలను వెదురు బొంగులకు అలంకరించి కామని దహనం చేశారు. శ్రీకావేరిరాజుపురం, సన్నగుంట గ్రామాల్లోని గిరిజనులు తమ సాంప్రదాయబద్ధంగా పండుగను జరిపారు. ఎండు ఆవు పేడతో జొన్న రొట్టెలను కాల్చి బంధుమిత్రులకు పంచారు. ముఖ్యంగా చిన్నారులు అధికంగా పలు రంగులను చల్లుకున్నారు. శ్రీకావేరిరాజుపురం, వెంగళరాజుకుప్పం, పాలసముద్రం, వనదుర్గాపురం గ్రామాల్లోని చిన్నారులు ఉట్టి కొట్టి రంగులు చల్లుకుని ఉల్లాసంగా హోలీ పండుగ చేసుకున్నారు.

దాడులు చేస్తే సహించం




మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

గంగాధరనెల్లూరు: వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి హెచ్చరించారు. గంగాధరనెల్లూరు మండలంలోని బాల గంగనపల్లి పంచాయతీ కుప్పనపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేందర్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి థామస్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడికి యత్నించడం దారుణమని తెలిపారు. అర్ధరాత్రి డీజే సౌండ్లతో ఫుల్లుగా మద్యం తాగి ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించారన్నారు. ఆడవారు ఉన్నారని కూడా చూడకుండా ఆయన్ను కిందకు తోసేశారని జ్ఞానేందర్‌రెడ్డి డిప్యూటీ సీఎం నారాయణస్వామికి తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

రావణబ్రహ్మగా అగస్త్యేశ్వరుడు

చిత్తూరు రూరల్: పంగుణి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చిత్తూరు నగరం ఈశ్వరగుడివీధిలోని శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నాయకర్స్ ఆధ్వర్యంలో రావణ బ్రహ్మ అలంకారంలో స్వామి వారు కనువిందు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం మూలస్థానంలోని స్వామివారికి అభిషేకం జరిపించారు. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

మైండ్ బ్లోయింగ్ బ్రెదరూ!



నేను అట్టాంటి..ఇట్టాంటి వాణ్ని కాను మేస్త్రీ హామీలకు మైండ్ బ్లోయింగ్ బ్రెదరు అంటిరీ..!

అనే లెవెల్లో అమరన్న 'ఆత్మీయ' గీతం బెంగళూరులో పాడేకాడికి పలమనేరులో రీసౌండ్ వచ్చింది. మొన్నటికి మొన్న అమరన్న బెంగళూరుకు పొయ్‌నాడంట! ప్రైవాంసాంద్రులతో మీటింగ్ పెట్నాడంట. ఏంబా..ఈసారి 'పలమనేరు సైకిల్'ఓవరాయిలింగ్ చేయాల..రంగులేయాల..జోరుగా పోయేదానికి గాలి కొట్టాల.. అని వాళ్లకు బాగా గాలికొట్నాడంట. సరే! ఎలచ్చన్ టయిం కదా.. ఎదురైన పెతీ వోడికీ గాలి కొట్టడం కామన్..ఉబ్బేవాళ్లు ఉబ్బుతారు..దొబ్బేవాళ్లు దొబ్బుతారు. ఇక్కడ అమరన్న ఇచ్చిన హామీకి ఉబ్బాలా? దొబ్బాలో అర్థం కాక ప్రైవాసాంద్రులు క్వశ్చన్ మార్క్ ఫేసులు పెట్నారంట. ఏందిరా సామీ ఈ కత అంటే.. ఈడ పలమనేరులో సరస్వతీ కేపు, చర్చి, పద్మశ్రీ సరికిల్లులో కర్నాటక ఆర్టీసీ వోళ్ల యాడబడితే బస్సులాపి ఎక్కించుకుంటాంటే ప్యాసింజర్లకు ఉస్సూబుస్సూ అని రన్నింగ్ రేసు మాదిరి పరిగెత్తా ఎక్కాల్సి వస్తాందంట. పిక్కబలమున్నోడు బస్సును అందుకుంటాడు..లేనోడు బస్సు గతి ఇంతే అని తత్వం అందుకుంటున్నాడని అమరన్న చెవిన పడిందంట! అంతే..ఈతూరి చెంద్రన్న ఇచ్చిన హామీల కంటే లోకల్‌గా డిపరెంటు హామీ ఇస్తే 'సూపర్' అని డిసైడైనాడు. అధికారంలోకి వస్తే ఒకేచోట ఈడ కర్నాటక బస్సులాపిస్తా అని మైకులో గా..ట్టిగా చెప్పేకాడికి ఆడ టాక్ ఆఫ్ ద మీటింగ్ అయ్యిందంట! అమరన్న మీటింగ్‌కు పిలిచిన ప్రైవాసులంతా సౌండ్ పార్టీలు..కార్లున్నోళ్లేనంట! వాళ్ల కార్లలో యాడికిబోవాలన్నా పోయేవాళ్లేగానీ బస్సులెక్కే టైపు కాదు కదా..అని కొందరు కిసుక్కున నవ్వినారంట. ఆ చేసేదేదో ఒక పార్టీలో గెలిచి, జంప్ జిలానీ అయ్యి, 'సైకిలెక్కి' మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకుచేయలేక పోతివి?..ట్రాఫిక్ పోలీసోళ్లకు చెబితే వాళ్ల చిటికెలో చేసే పనేకదా!..ఇది చెప్పేదానికి ఇంత దూరం రావాల్నా? అనిప్రైవాసులు చెవులు కొరుకున్నారంట. అల్టిమేట్‌గా మా మైండ్ బ్లోయింగ్ బ్రెదరూ అని వాళ్లంతా ఎవరి కార్లలో వాళ్ల ఇళ్లకు పోయినారంట.

-పలమనేరు

సైనికుల్లా పని చేయండి



విజయపురం : ఆలపాకంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

విజయపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటలో మరోసారి జెండాను ఎగుర వేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉత్సాహంతో సైనికుల్లా పనిచేయాలని రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలపాకం గ్రామంలో మంత్రి సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి, మంత్రి ఆర్‌కే రోజాను గెలిపించాలని ఓటర్లను కోరారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రజలు చూశారని గుర్తు చేశారు. మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు. అలాగే నగరి నియోజకవర్గంలో మంత్రి ఆర్‌కే రోజా చేసిన అభివృద్ధి గత 40 ఏళ్లలో ఏ రాజకీయ నాయకుడు చేయలేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపినాథ్, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎంపీటీసీలు అంబిక, హరినాయుడు, శివరాజు, రాజగోపాల్, సర్పంచ్ బాబు, నాయకులు కుమార్‌రెడ్డి, గోవిందస్వామి, కిషోర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు: రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం పుత్తూరు మున్సిపాలిటీలోని 14, 15 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు డి.శంకర్, డి.జయప్రకాష్, సచివాలయ కన్వీనర్ ఏకాంబరం, కౌన్సిలర్లు భానుమతి, హేమలత, షకీల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూర్తిస్వామికి నివాళి..

గురుకుల్ మూర్తిస్వామి పట్టణ ప్రజలకు అందించిన సేవలు మరువలేమని రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కాపువీధిలోని మూర్తిస్వామి ఇంటికి వెళ్లిన ఆయన మూర్తిస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హోలీ.. ఆనందాల రంగేళి



హోలీ వేడుకల్లో మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి

నగరి : రంగురంగుల హోలీ.. ఆనందాల రంగేళిగా నిలిచింది.. స్థానిక మార్వాడీలు నెత్తకండ్రిగ వద్ద గల శ్రీనివాస కల్యాణ మండపం వద్ద సోమవారం హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ, డ్యాన్సులు చేస్తూ సంతోషంగా గడిపారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు పిల్లల నుంచి పెద్దల వరకు సంపన్నుల నుంచి సామాన్యుల వరకు అందరూ వేడుకలకు హాజరై ఉత్సాహంగా హోలీ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకలకు మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. రంగులు చల్లుకుని వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగను మార్వాడీలు జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బీడీ భాస్కర్, బాలకృష్ణ, గోపాల్‌రెడ్డి, దయానిధి, ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, మురుగ తదితరులు పాల్గొన్నారు.